తెగిన విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి

యాచారం, మార్చి 20, ప్రభాతవార్త : విద్యుత్ ఘాతానికి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గురువారం కురిసిన భారీ వర్షానికి విద్యుత్ స్తంభాలు తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంజయ్య శుక్రవారం ఉదయం బోరుబావి మోటర్‌ను స్టార్ట్ చేద్దామని స్టార్టర్ డబ్బా వద్దకు వెళ్లడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. అంజయ్యకు భార్య, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. వారిలో ఒకరికి వివాహం చేయాల్సి ఉంది.

జీరో మొబైల్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు

బయటి వ్యక్తులు రాకుండా కట్టడి
వాటర్ బాయ్‌లను క్షుణ్ణంగా తనిఖీ
టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ ఆదేశం

వికారాబాద్, ప్రభాతవార్త : 10వ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు జూమ్ మీటింగ్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సజావుగా జరిగేలా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షల్లో విధులు నిర్వహించే సిబ్బంది వద్ద పరీక్షలు నిర్వహించే ప్రాంగణంలో మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి బయట వ్యక్తులను రాకుండా కట్టడి చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించేముందు ఏఎన్ఎం, పోలీస్ బందోబస్తు, వాటర్ బాయ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను జీరో మొబైల్ జోన్‌గా ఉంచే బాధ్యత చీఫ్ సూపరిండెంట్లదేనని కలెక్టర్ తెలిపారు. రోజువారి డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రం పేపర్ సీరియల్ నెంబర్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సీసీఏ రూల్స్ మేరకు చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జూమ్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్, మార్చి 20, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రేటర్ తోపాటు శివారు ప్రాంతాలకూ బూస్ట్ ఇచ్చింది. అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమ ప్రాధాన్యతనిస్తూ రూ.3,24,234 కోట్లతో ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ కేటాయింపుల వివరాలను వెల్లడించారు. అయితే ఈ కేటాయింపులతో భాగ్యనగరానికి పెద్దగా ఒరిగేది ఏమీ లేదని విపక్షాలు పెదవి విరుస్తుండగా.. నగరాభివృద్ధికి భారీగా మేలు జరుగుతుందని అధికార పక్షం ధీమా వ్యక్తంచేస్తోంది. ఇటీవల మూడుగా విభజించిన జిహెచ్ఎంసి, సిఎంసి, ఎంఎంసిలకు ప్రత్యేక నిధులంటూ కనిపించలేదు. అయితే రాజధాని హైదరాబాద్ రూపురేఖలను మార్చేలా మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ, సరికొత్త భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, కార్యాచరణను ప్రకటించారు. అలాగే కొత్త పింఛన్లకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సింహభాగం సిటీలోనే ఉంటాయి. రానున్న ఎన్నికల వాతావరణానికి ఇవి ఎంతో మేలుచేస్తాయని అధికార పార్టీ భావిస్తోంది. వీటిల్లో కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.

మొదటి దశలో 55 కి.మి మేర మూసీ ప్రక్షాళన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న మూసీ నది అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవనానికి రూ. 1,500 కోట్లు కేటాయించారు. మొదటి దశ కింద 55 కిలోమీటర్ల మేర నది ప్రక్షాళన చేపట్టనున్నారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుండి గాంధీ సరోవర్ వరకు పనులు జరుగుతాయి. నదిలోకి గోదావరి జలాలను మళ్లించడం ద్వారా ప్రవాహాన్ని పెంచడం, వరద నియంత్రణ మరియు నదీ తీరంలో అంతర్జాతీయ స్థాయి రిక్రియేషన్ సౌకర్యాలను కల్పించడం. మూసీ బఫర్ జోన్‌లో ఉన్న ప్రజలకు మానవీయ కోణంలో నష్టపరిహారం పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జలమండలికి ఉచిత వాటర్ సబ్సిడి కోసం 300 కోట్లు, వాటర్ బోర్డు డెవలప్‌మెంట్ పనుల కోసం రూ.1,450 కోట్లు కేటాయింపులు జరిగాయి.

'గ్రేటర్'కు వరాలిలా..

మహా నగరాభివృద్ధికి రూ. 4,754 కోట్లు
మూసీ సుందరీకరణకు రూ. 1,500 కోట్లు
బఫర్ జోన్ వాసులకు నష్టపరిహారం
మెట్రో రెండవ దశ విస్తరణకు రూ.600 కోట్లు
ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్‌కు రూ.300 కోట్లు
హెచ్‌సిఐటిఐకి రూ.2,654 కోట్లు
కొత్త పింఛన్లకు గ్రీన్‌సిగ్నల్‌తో సింహభాగం సిటీకే
పురపాలక సంఘానికి రిక్తహస్తం

మెట్రోపై కీలక నిర్ణయాలు ఇవీ..

నగర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మెట్రోపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మెట్రో టేకోవర్‌లో భాగంగా ఎల్ అండ్ టీ ఆధీనంలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది. దీని కోసం సుమారు రూ. 15,000 కోట్ల మేర బాధ్యతలను ప్రభుత్వం స్వీకరించనుంది. అదే విధంగా రెండవ దశ కోసం రూ.600 కోట్లు ప్రాథమికంగా కేటాయించారు. దీంతో పాటు కొత్త కారిడార్లు నిర్మాణంలో భాగంగా పాతబస్తీ, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలకు మెట్రోను అనుసంధానిస్తూ కొత్త మార్గాలను సిద్ధం చేశారు.

సరికొత్త ఆర్థిక మండలిగా ఫ్యూచర్ సిటీ...

నగర శివార్లలో సరికొత్త ఆర్థిక మండలిగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కోసం రూ.300 కోట్లు కేటాయింపులు జరిగాయి. దాదాపు 30,000 ఎకరాలలో అత్యాధునిక మోలిక సదుపాయాలతో ఈ నగరం రూపుదిద్దుకోనుంది. ఇందులో భాగంగా అండర్‌గ్రౌండ్ పవర్ సిస్టమ్స్, స్మార్ట్ గ్రిడ్లు , రేడియల్ రోడ్ల అనుసంధానం ద్వారా ఈ నగరాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. కనెక్టివిటీలో భాగంగా మచిలీపట్నం పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఈ నగరాన్ని అనుసంధానించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. హెచ్ఎండిఎ డెవలప్‌మెంట్ కోసం 500 కోట్ల కేటాయింపులు జరిగాయి.

ఇతర కీలక కేటాయింపులు ఇలా..

హైదరాబాద్ నగర అభివృద్ధికి హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్ సిటీ) కింద రూ.2,654 కోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి ప్రతిపాదన లేకున్నా రూ.2654 కోట్లు కేటాయించగా ఈసారి బడ్జెట్‌లో సైతం ఒక్క అంకె కూడా మారకుండా అదే నిధుల్ని బడ్జెట్‌లో పొందుపరిచింది. జిహెచ్ఎంసి, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని రోడ్లు, నాళాల అభివృద్ధికి ఈ నిధులు వెచ్చించే అవకాశం లేకపోలేదు.

రంగారెడ్డి జిల్లాకి కేటా'యింపు'లెంత?

రంగారెడ్డి అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు రంగారెడ్డి జిల్లాలో పలు కీలక ప్రాజెక్టులకు ఊతం ఇస్తాయని అధికార పార్టీ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. జిల్లాలో నగరీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక వసతులు, ఐటీ, పరిశ్రమలు, విద్య, ఆరోగ్య రంగాలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖకు 24వేల కోట్లకు పైగా కేటాయించడంతో జిల్లాలో రైతులకు గణనీయంగా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. రైతు భరోసా పథకం కోసం సుమారు 18 వేల కోట్లు కేటాయించటంతో జిల్లాలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మోయినాబాద్ మండలాల్లో రైతులకు పెట్టుబడి సహాయం, పంటల విస్తరణకు ఊతం లభించనుంది. సాగు నీటి శాఖ 23,000 కోట్లకు పైగా నిధులు ఇవ్వడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు ముందడుగు పడతాయని హర్షం వ్యక్తమవుతోంది. పట్టణాభివృద్ధి శాఖకు దాదాపు 17 వేల కోట్లు ఇవ్వడంతో శంషాబాద్, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల ప్రాంతాల్లో మౌలిక వసతులు, డ్రైయినేజీ, రోడ్ల అభివృద్ధి పనులు పరుగులు పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. రోడ్లు, భవనాలు శాఖకు సుమారు రూ.5,900 కోట్లు కేటాయించడంతో జిల్లాలో గ్రామీణ, పట్టణ రహదారుల విస్తరణ, రవాణా సౌకర్యాల మెరుగుపడే అవకాశం ఉంది. అదే విధంగా గ్రామీణాభివృద్ధి (పంచాయతీ రాజ్)కి రూ.31 వేల కోట్లు కేటాయించటం ద్వారా.. గ్రామాల్లో రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాల అభివృద్ధి ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నారు. విద్యా శాఖకు రాష్ట్రవ్యాప్తంగా 23,000 కోట్లకు పైగా కేటాయించటంతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల అభివృద్ధి - గ్రామీణ విద్యార్థుల చదువులకు వసతులు మెరుగుపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

పాలమూరు జలాలపై కోటి ఆశలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో సరైన సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల ఆధునీకరణ లేకపోవడంతో ముఖ్యంగా మెట్ట ప్రాంత రైతులకు పంటల సాగు కష్టంగా మారింది. నీటి లభ్యత లేక, వర్షాధార సాగుపై ఆధారపడటం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. ఈ పేపథ్యంలో శుక్రవారం అసెంబ్లీల ప్రవేశ పెట్టిన బడ్జెట్ జిల్లాలోని రైతులలో ఆశలు చిగురిస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు కేటాయించారు. ఈ ప్రాంతానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు-రంగారెడ్డి పథకం ప్రధానమైనది.

కృష్ణా జలాల కోసం పదేళ్లుగా నిరీక్షణ

కృష్ణా జలాలను ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు తరలించాలనే సలకల్పంతో పదేళ్ల క్రితమే పథకానికి అంకురార్పణ జరిగింది. కానీ ఇప్పటి వరకు పూర్తి చేయలేకపోయారు. జూరాల నుంచి 70 టీఎంసీల జలాలను ఎత్తిపోతల ద్వారా ఈ జిల్లాలకు సాగునీటిని అందించాలని పథకం రూపకల్పన చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2.70 లక్షల ఎకరాలు తడపనున్నారు. అందులో 2 లక్షల ఎకరాలు వికారాబాద్ జిల్లా భూములే ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లుగా పథకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం పనులు ఈ జిల్లాలోకి ప్రవేశించలేదు. కొడంగల్, పరిగి, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలకు పాలమూరు జలాలు వస్తే పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతాయి. మరో రెండేళ్లలో పథకం పూర్తి చేస్తారని భావిస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్టుతో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న శివసాగర్ ప్రాజెక్టు పనులు కూడా ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పెండింగ్‌లో శివసాగర్ ప్రాజెక్టు పనులు

యాలాల మండల కేంద్రం వద్ద ప్రవహిస్తున్న కాకరవేణి నదిపై 21 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన శివసాగర్ ప్రాజెక్టు పనులు 60 శాతం మాత్రమే పూర్తి చేసి వదిలేశారు. 2005లో సీఎం వైయస్ రాజశేఖరరెడ్డి చొరవ తీసుకుని ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు.

శివసాగర్ ప్రాజెక్టుకు మోక్షం లభించేనా?
సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేయడంతో జిల్లా రైతుల హర్షం

అప్పట్లో కేవలం రూ.5 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తి చేయవచ్చని అంచనాలు రూపొందించారు. కానీ వ్యయం అమాంతంగా పెరిగింది. దాంతో పలుమార్లు ప్రాజెక్టు పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. 2 వేల ఎకరాల ఆయకట్టు భూములకు జలాలు అందిం చాలనుకున్నా వెయ్యి ఎకరాలకే పరిమితం చేశారు. ఇప్పటి వరకు రూ.20 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం. కొత్త అంచనాలు రూపొందించి మరో 15 కోట్ల రూపాయలను విడుదల చేసి కాల్వలు, తూములు తదితర నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఏదేమైనా జిల్లాలో కోటపల్లి ప్రాజెక్టు మరమ్మతు పనులు ఇటీవల చకచకా సాగుతున్నాయి.

చురుగ్గా సాగుతున్న కోటపల్లి ప్రాజెక్టు పనులు

50 ఏళ్ల క్రితం నిర్మించిన కోటపల్లి ప్రాజెక్టుకు ఆశించినంత నిధులు లేక నీరసించిపోయింది. యేడాది క్రితమే స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవ తీసుకుని రూ.80 కోట్లు మంజూరు చేయించారు. ప్రస్తుతం కాల్వలు మరమ్మతు పనులు, ప్రాజెక్టు ఆధునీకరణ చురుకుగా సాగుతున్నాయి. పరిగిలో లఖ్నాపూర్, యాలాల మండలంలో జుంటుపలి మధ్యతరహా ప్రాజెక్టులకూ నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్నదని రైతులు అంటున్నారు.

ఆకాశ వీధిలో మెరిసింది నెలవంక
వ్యాదిలో నింపింది ఆశల వంక

నేడే రంజాన్

చార్మినార్, మార్చి 20 ప్రభాతవార్త: ఆకాశంలో నెలవంక కనిపి ంచటంతో ముస్లింలు ఈనెల 21వ తేదీ శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్ పండుగ)ను భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. గత నెల 19వ తేదీన పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. నెలరోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షలు నిర్వహించారు. ప్రతీ రోజు సాయంత్రం ఉపవాసదీక్షలు విడిచిపెట్టిన అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. శుక్రవారం రా త్రి ఆకాశంలో నెలవంక కనిపించటంతో ముస్లి ంలు శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్ పండుగ)ను జరుపుకోనున్నారు. హైదరాబాద్ పాత నగరంలో పండుగ వాతావరణం కనిపించింది. ముస్లింలు ఒకరికి ఒకరూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాగా పాతబస్తీలోని మార్కెట్లలో వస్తువులు ఖరీదు చేయటానికి రావటంతో మార్కెట్లు కిక్కిరిసిపోయాయి.


మక్కామసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వికారాబాద్ జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పి

వికారాబాద్, ప్రభాతవార్త : రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ, నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి విరమించి జరుపుకునే ఈ వేడుక, జిల్లా ప్రజ లందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధిని నింపాలని ఎస్పీ ఆకాంక్షి ం చారు. ఈ పండుగ స మాజంలో మత సామరస్యాన్ని, సోదర భావాన్ని మరింత పటిష్టం చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

లక్ష్యాలకు అనుగుణంగా
రుణాలు ఇవ్వండి
-బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టరేట్‌లో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 పై జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ అమలుకై ప్రత్యేక బ్యాంకర్ల (డీసీసీ) సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 యాక్షన్ ప్లాన్ కింద ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా యూనిట్ల స్థాపన చేపట్టుటకు కార్యాచరణను బ్యాంకర్ల సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లక్ష రూపాయల విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన యూనిట్లు 90 శాతం సబ్సిడీతో అందించబడుతాయన్నారు. ప్రస్తుతం గిగ్ వర్కర్లుగా ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ అయినటువంటి జొమాటో, స్విగ్గి, ర్యాపిడో మొదలైన వాటిలో పనిచేస్తున్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 3లక్షల రూపాయల విలువ గల గూడ్స్/ప్యాసింజర్, త్రీ వీలర్ యూనిట్లు 70 శాతం సబ్సిడీతో మంజూరు చేయబడతాయని ఈ వాహనాల ద్వారా వారు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. 3 నుండి 7 లక్షల విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు 60 శాతం సబ్సిడీతో మంజూరు చేయబడతాయని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా ముఖ్యంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. షెడ్యూల్డు కులాల రైతులు సోలర్ యునివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాకు ఈ పథకం కింద 168 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 82 త్రిచక్ర వాహనాల యూనిట్లు, 17 సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు కేటాయించబడినట్లు తెలిపారు. ఈ యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయడంలో బ్యాంకర్లు చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 24 లోగా అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని, బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించడంపై బ్యాంకర్లు, అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె.బాబు మొజెస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.యాదగిరి, ఎస్బిఐ, యుబిఐ, టిజిబి, బిఓబి, సిబిఐ, కెనరా, పీఎన్ బి బ్యాంకులకు సంబంధించి జిల్లా కంట్రోలర్లు పాల్గొన్నారు.

గ్రామాలలో ఇచ్చే ప్రతి పథకంలోనూ
కేంద్రం భాగస్వామ్యం
రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వస్తాయి: ఎంపి డికె అరుణ

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 20 ప్రభాతవార్త: గ్రామాలలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పథకంలో కేంద్ర నిధులు ఉన్నాయని మహబూబ్‌నగర్ పార్ల మెంట్ సభ్యురాలు డికె అరుణ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో ఓ సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కేంద్ర నిధులతో గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రాలు, రోడ్లు, పాఠశాల భవనాలు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. అన్ని శాఖల అధికారులు పని చేస్తేనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని పెర్కొన్నారు. రాబోయో రోజుల్లో మరిన్ని కేంద్ర నిధులు విడుదల అవుతాయని అన్నారు. గ్రామాలలో బిజెపిని బలోపేతం చేసే భాద్యత కార్యకర్తలపై ఉందని ఆమె పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ టంగుటూరు విజయకుమార్..బిజెపి మండల అధ్యక్షులు ఏదిర రాజు, సర్పంచ్ జి.విజయలక్ష్మి, దుష్యంత్ రెడ్డి, చెంది మన మహేందర్ రెడ్డి ,కందూర్ మనోహర్ రెడ్డి, జి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

-25లోపు లక్ష్యాలను పూర్తి చేయాలి -పెండింగ్ పనులపై కలెక్టర్ దీపక్ తివారి సీరియస్..
-స్వయంగా విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించిన జిల్లా బాస్

దౌల్తాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా సిసి రోడ్డు, ప్రహరీ గోడల నిర్మాణాలను మార్చి 25వ తేదీ లోపు పూర్తి చేయాలని అల్టిమేటం జారీ చేశారు. 99 రోజుల ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం అందుతున్న 12 గంటల సేవలను 24 గంటలకు పెంచేలా ప్రతిపాదనలు పంపాలని డిఎంహెచ్ఓ స్వర్ణకుమారిని ఆదేశించారు. ఆసుపత్రుల్లో రోగుల కోసం తక్షణమే

ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

సురక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు అందేలా చూడాలని సూచించారు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్

పర్యటనలో భాగంగా పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులకు వెళ్లిన కలెక్టర్, స్వయంగా ఇంగ్లీష్ సబ్జెక్ట్‌పై మెళుకువలు నేర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని హెచ్చరించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి మండల స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్షచౌదరి, పంచాయితీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ గాయత్రి, ఎంపిడిఒ శ్రీనివాస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడికి నోటీస్

పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త : గత మూడు రోజుల క్రితం పెద్దేముల్ మండలం గొట్లపల్లి మాడల్‌స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఓ ఉపాధ్యాయుడు చితకబాదాడు. దీంతో బాధిత విద్యార్థి తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, శుక్రవారం గొట్లపల్లి మాడల్ స్కూల్‌ను మండల విద్యాదికారి నర్సింగ్‌రావు సందర్శించారు. ఈ సందర్బంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ విద్యార్థికి వాతలు వచ్చేలా కొట్టిన ఉపాధ్యాయుడుని వివరణ కోరామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, సంబందిత ఉపాధ్యాయుడి వివరణ లిఖిత పూర్వకంగా తీసుకున్నామని చెప్పారు. అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న యంఈఓ

వంటగ్యాస్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

ఆమనగల్లు,మార్చి20, ప్రభాతవార్త; వంట గ్యాస్ సరఫరాలో అక్రమాలకు చోటులేకుండా సక్రమంగా సరఫరా చేయాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్యానాయక్ అన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు కల్గకుండా తగిన విధంగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మీ నర్సింహ్మా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని చైర్మన్ పత్యానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, వినియోగదారులు అసత్యపు ప్రచారాలతో ఆంధోళన చెందుతున్నట్లు వారు వివరించారు. నిరంతరం గ్యాస్ సరఫరా సక్రమంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు చైర్మన్ కార్యాలయ రికార్డులు పరిశీలించారు. చైర్మన్ వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, గణేశ్‌నాయక్ ఉన్నారు.

గ్యాస్ ఏజెన్సీలో రికార్డులు పరిశీలిస్తున్న చైర్మన్ పత్యనాయక్

చేవెళ్ల మార్కెట్ యార్డులో మేకల క్రయ విక్రయ సంతను ప్రారంబించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్లలో మేకల సంతను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: చేవెళ్ల పరిసర ప్రాంత వాసుల సౌకర్యర్థం మేకల మండిని ఏర్పాటు చేశామని, ప్రజలు మేకల మండిని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. శుక్రవారం చేవెళ్ల మార్కెట్ యార్డులో నూతనంగా గోర్రెల మేకల క్రయ విక్రయ సంతను చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంబించారు. ఈ సందర్బంగా చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గోర్రెల, మెకల వ్యాపారులకు సౌకర్యం కోసం ఒకే చోట విక్రయాలు,అమ్మకాలు జరుపుకునేందుకు వసతులు కల్పిస్తామన్నారు. రైతులు సంతను ఉపయోగించుకుని క్రయ విక్రయాలు సమృద్ధిగా చేసుకోవాలన్నారు. చేవెళ్లలో మెకల విక్రయాల సంత లేదని, రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, చేవెళ్లలో సంతను ఏర్పాటు చేయడంతో చేవెళ్ల ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు,చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్‌లు బండారి శైలజ ఆగిరెడ్డి, మదుసూదన్‌రెడ్డి, గోల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్,రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, సహకారం సంఘాల మాజీ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి,గోనే ప్రతాప్‌రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రామగౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు ఆగిరెడి ,మదుసూదన్ గుప్తా,యాదిరెడ్డి,బక్కారెడ్డి రవీదర్ రెడ్డి,రవీందర్,మంగళి యాదగిరి,నరేందర్‌గౌడ్,మాజీ సర్పంచులు జనార్ద న్‌రెడ్డి,పడాల ప్రబాకర్,మోహర్‌రెడ్డి, తదితరుల పాల్గోన్నారు.

హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్

నిరసన దీక్షలో పాల్గొన్న బిజెపి నాయకులు

షాద్ నగర్, మార్చి 20, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కే.ఎస్. రత్నం, మాజీ ఎమ్మెల్యే ,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,శ్రీరాములు యాదవ్, డి, పోరెడ్డి నరసింహా రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, యువకులకు, రైతులకు, పేదలకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లు ప్రవేశపెడుతున్నామని చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం, ఇచ్చిన హామీలకు తగిన విధంగా నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలమైందని ఆయన తెలిపారు. ప్రతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ద్వారా బాధ్యత తప్పించుకోవాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా తోడ్పడుతున్న రంగారెడ్డి జిల్లాకు తగిన న్యాయం జరగడం లేదని, ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలోని భూములను అమ్ముకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పరిస్థితి ఉందని, అయినప్పటికీ జిల్లా అభివృద్ధి విషయంలో ఎటువంటి పురోగతి కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే తన హామీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

బడ్జెట్‌లో జర్నలిస్టులకు పూర్తి నిరాశ

టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆగ్రహం

రంగారెడ్డిఅర్బన్, మార్చి20,ప్రభాతవార్త: బడ్జెట్ సవరణలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవలేదని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగా రెడ్డి జిల్లా కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బడ్జెట్‌లో జర్నలిస్టులకు సంబంధించిన ఒక్క ప్రస్తావన కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సంఘం నేతలు మండిపడ్డారు.

ముద్రా లోన్ పేరుతో సైబర్ మోసం

..రూ. 45 వేలు పోగొట్టుకున్న బండపల్లివాసి
...సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ

పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త: ముద్రా లోన్ ఇప్పిస్తామంటు సైబర్ నేరగాళ్ళు చేసిన పోన్ కాల్ నమ్మి ఒక వ్యక్తి రూ. 45 వేల రూపాయిలు పోగొట్టుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన దుబ్బాని శేఖర్ అనే వ్యక్తికి గత నెల 27-02-2026న 9046854554 అనె నెంబర్ నుంచి పోన్ వచ్చింది. అవతలి వ్యక్తి రూ. 5 లక్షలు ముద్రా లోన్ మంజూరైందని చెప్పగా భాధితుడు మొదటగా తనకు అవసరం లేదని నిరాకరించాడు. అయితే మార్చి 2వ తేదిన మళ్ళి అదే నెంబర్ నుంచి పోన్ చేసిన నేరగాడు ఈ రోజే ఆఖరి రోజు వెంటనే స్పందించకపోతే లోన్ రద్దు అవుతుందని నమ్మబలికాడు. దీంతో భాధితుడు లోన్ కావాలని కోరగా నేరగాడు ఒక ఓటిపి పంపిస్తామని అది చెబితే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపాడు. భాధితుడు తన పోన్‌కు వచ్చిన ఓటిపిని చెప్పగానే అతని ఖాతా నుంచి నాలుగు విడతలుగా రూ. 4500, రూ.9433, రూ.9433, రూ.21699 మొత్తంగా రూ.45065 విత్ డ్రా అయ్యాయి, మోసపోయానని గ్రహించిన భాధితుడు పోలీసులను ఆశ్రయించగా ఐటి యాక్ట్ 2008 ప్రకారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ మాట్లాడుతూ అపరిచితుల వ్యక్తుల నుంచి వచ్చె పోన్‌కాల్స్ నమ్మి ఎట్టి పరిస్థితులలోను ఓటిపి బ్యాంకు వివరాలు చెప్పకూడదని అన్నారు. అపరిచిత లింకులను క్లిక్ చేయరాదని,వాట్సప్ ద్వారా వచ్చె అనుమానస్పద అప్లికేషన్లు డౌన్‌లోడ్ చేయకూడదని అన్నారు. ఒక వేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే గోల్డన్ అవర్ తొలి 60 నిమిషాలలోపు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు పోన్‌చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(ఎన్‌సిపిఆర్)లో పిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలో పోన్ చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందె అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-సర్పంచ్ ఇమ్మడి మహేష్

తలకొండపల్లి మార్చి 20 ,ప్రభాతవార్త: గ్రామంలోని ప్రజల మోలిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని వెంకట్రావుపేట్ సర్పంచ్ ఇమ్మడి మహేష్ అన్నారు. తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు సర్పంచ్ ఇమ్మడి మహేష్ అధ్యక్షతన గ్రామ గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించారు. సందర్బంగా మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికీ అవసరమాగు త్రాగునీరు, విద్యుత్ లైట్లు, మురుగు కాలల సమస్యలు ఉంటే పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తానన్నారు. గ్రామంలో మిగిలి పోయిన పనులను ప్రణాళిక బద్ధంగా ఏర్పరచుకొని పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని కూల్చివేసి నూతనంగా మాత్మ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. మహనీయుల అడుగుజాడల్లో యువకులు నడవాలని అందుకు వారి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మహేష్, ఉప సర్పంచ్ పోలే ప్రశాంతి, కార్యదర్శి జమీర్, వార్డు సభ్యులు కానుగుల భాగ్యమ్మ, తోట శ్రీనివాసులు, గొల్ల లింగం, గువ్వ శంకరయ్య చప్పిడి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావు పేట గ్రామంలో సమావేశం నిర్వహిస్తున్న సర్పంచ్ మహేష్

ఘనంగా మైసమ్మ ,ఎల్లమ్మ ఆలయాల వార్షికోత్సవాలు

పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 20, ప్రభాత వార్త: పోచారం డివిజన్ ప్రతాప సింగారంలోని గుబ్బరి గట్టు మైసమ్మ ఎల్లమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ శుక్రవారం పాల్గొని పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్‌తో పాటు బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్‌లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, పోచారం డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, నాయకులు కొంతం అంజిరెడ్డి, గాయరు విశ్వనాథం, పద్మారెడ్డి, పి. ప్రభాకర్ గౌడ్, బద్దం కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప సింగారంలోని గుబ్బరి గట్టు మైసమ్మఎల్లమ్మల దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి

కుల్కచర్ల,మార్చి 20, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వేనుకపడ్డ గ్రామాల అభివృద్ధి జరుతున్నామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండమిది తాండ గ్రామ పంచాయతిలోసిసి రోడ్డును స్థానిక సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..గత బిఆర్‌ఎస్ ప్రభుత్వనికి ధనిక రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వలేదని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంత్సరాల పాలనో రైతులకు 2 లక్షల రుణ మాఫి, సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం, పంపిణి,మహిళలకు ఉచిత బస్సు పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు.
పరిగి నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి దేవ్‌సింగ్,కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్ పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, జి.రమేష్, వార్డు సభ్యుల ప్రమీల వినోద్, అనందనం, చందర్, మోహన్, మల్లు తదితరులు పాల్గొన్నారు.

ముస్లీం మహిళలకు ఈద్‌కా తోఫా అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

పవిత్ర రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలి

-ఈద్‌కా తోఫాల పంపిణీ

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: ముస్లీంలు పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ నారాయణగార్డెన్స్‌లో శుక్రవారం ముస్లీంలకు రంజాన్ సందర్భంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈద్‌కా తోఫా' లలో భాగంగా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ విచ్చేసి లబ్దిదారులకు రంజాన్ కానుకలను అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ మతాల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తుందని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గత నెలరోజులుగా నియమ, నిష్ఠలతో ఉపవాసదీక్ష చేస్తున్న ముస్లీం సోదరులు మతసామరస్యాన్ని చాటుతూ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారని మస్జీదు కమిటీల ద్వారా ఈద్‌కా తోఫాలకు సంబంధించి లబ్దిదారులను ఎంపిక చేయడం ద్వారా అందించామని తెలిపారు. రంజాన్ కానుకలతో ముస్లీం కుటుంబాల్లో సంతోషం నెలకొందని పండుగను ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరుపుకోవాలంటూ ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు వాజీద్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, మెట్టు రమేశ్, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎం.రహమాన్, మున్సిపల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, కడుపొల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి ఎంపీ రాజేందర్‌ను సన్మానిస్తున్న ప్రవీణ్‌రావు తదితరులు

ఎంపి రాజేందర్‌కు ప్రవీణ్‌రావు సన్మానం

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బిజెపి మేడ్చల్ రూరర్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్-ఘట్‌కేసర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు సన్మానం చేశారు. ఎంపీ నివాసానికి ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ ఈటల జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిత్యం అంకితభావంతో పనిచేస్తున్న ఎంపీ రాజేందర్ అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో చూపుతున్న చిత్తశుద్ది సేవాదృక్పథం అందరికి ఆదర్శమని ప్రవీణ్‌రావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు కొలిచెలిమి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఉదారి కృష్ణ, అవుషాపూర్ అధ్యక్షులు చీమల భానుయాదవ్, కొత్త సుఖేష్, మధునాయక్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, మదుసూధన్‌రెడ్డి, సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మండలి ప్రభుత్వవిప్‌గా వెంకట్ నియామకంపై హర్షం

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వవిప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్‌ను మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీనాయక్ సన్మానించారు. శుక్రవారం శివాజీనాయక్ ఎమ్మెల్సీ వెంకట్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శివాజీనాయక్ మాట్లాడుతూ విద్యార్థి నాయ కుడిగా అంచలంచెలుగా ఎదిగి ఎమ్మెల్సీగా మండలిలో ప్రభుత్వవిప్‌గా నియమించడం హర్షణీయన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వెంకట్ సేవలను అధిష్టానం గుర్తించి ఆయనకు ఉన్నతమైన పదవులు ఇస్తుందన్నారు. వెంకట్ ప్రభుత్వవిప్‌గా నియమితులు కావడం పట్ల శివాజీనాయక్ హర్షం వ్యక్తం చేశారు.



ప్రభుత్వవిప్ వెంకట్‌ను సన్మానిస్తున్న శివాజీనాయక్

23న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర

కందుకూరు, మార్చి 20, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదిన ఇబ్రహీంపట్నం నుండి కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ తెలిపారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం ఆవరణలో మండల కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం వలన గ్యాస్ పెట్రోల్,డీజిల్, కొరత ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి కొరతలేదని పేర్కొంటుందని అయినా ప్రజల కష్టాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి పశ్చిమాసియా దేశా ల ఉద్రిక్త తలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కందుకూరు మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చిన స్థలం చూపలేదని, బెగర్ కంచ ప్రాంతంలో రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం కోసం భూములను తీసుకోవడం అన్యాయమని ఈ విషయంలో రైతుల పక్షాన సిపిఎం పార్టీ మేల్కొని పోరాటం చేస్తుందని తెలియజేశారు. రోడ్డు అభివృద్ధి కావాలని అందరి అభిప్రాయం ఉన్న పేద రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో స్మశాన వాటికల సమస్యలు మరియు ఆన్లైన్లో భూముల వివరాలు తొలగించడం రేషన్ కార్డులు వృద్ధాప్య పింఛన్లు భూభారతి సమస్యలు వంటి అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ న ఇబ్రహీంపట్నం కేంద్రం నుండి కొంగరకలాన్ గ్రామ పరిధిలో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులతోపాటు ఆయా మండలాల ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి బుట్టి బాలరాజు తో పాటు పలువులు నాయకులు పాల్గొన్నారు .

రామయ్య దర్శనానికి .. రండి.. దయచేయండి..

మహనీయుడి శోభాయాత్రలో పాల్గొనడం అదృష్టం
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్, మార్చి 20, ప్రభాతవార్త: రామన్న దర్శనానికి రండి.. దయచేయండి.. అంటూ షాద్ నగర్ హిందూ వాహిని ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామనవమి రోజున జరిగే శ్రీరామ శోభాయాత్రకు హిందూ వాహిని సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్లు రాజు నాయక్, జమాల్పూర్ చందు తదితరులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన చేత శ్రీరామ శోభాయాత్ర ఆహ్వాన పత్రాలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ హిందూ సంప్రదాయంలో శ్రీరామచంద్రుడికి ఒక ప్రత్యేకత ఉందని, అలాంటి మహనీయుడి శోభాయాత్రలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, కౌన్సిలర్లు సంతోషి బాయ్ చందూలాల్, రాజు నాయక్ తదితరులకు ఆహ్వాన పత్రాలు అందించారు. దువాహిని సభ్యులు చెట్ల వెంకటేష్, క్యామ మహేష్, సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, కమలాజి శ్రీనివాస్ చారి, గుండు అశోక్, గంద్రాతి శివశంకర్, మంగ విజయ్, పసలోటి శ్రావణ్, గుడాల వెంకటేష్, అల్లాడి శ్రీను, మాడమోని మధు, రామకృష్ణ, దేవేందర్, అశోక్, తరుణ్, శ్రీకాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసి గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

వీరశైవులకు అండగా ఉంటాం

యువదళ్ నూతనన కార్యవర్గం హామీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త : వీరశైవ యువదళ్ తాండూ రుశాఖ అధ్యక్షుడుగా వాలి వినోద్‌కుమార్ ఎన్నికైనారు. ఈ మేరకు శుక్రవారం భావిగి భద్రేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కారవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కోటం త్రి శూల్, గౌరవాధ్యక్షుడుగా అగ్గనూర్ సంకేత్, ఉపాధ్యక్షులుగా మద్రికి చంద్రకాంత్, సడిగి వినోద్‌కుమార్, బిర్కడ్ శివకుమార్, సహాయ కార్యదర్శులుగా తుప్పుడు రవికుమార్, ప సారం గణేష్, హేరూర్ రాకేష్, కోశాధికారిగా మడపతి సిద్దయ్య స్వామి, కార్యవర్గ సభ్యులుగా ఆడికి శశాంక్, గదిగి కిరణ్‌కుమార్, మడ పతి నాగేంద్రప్రసాద్, అన్నారం దినేష్‌కుమార్, ముదేల్లి ప్రశాంత్, గంగిమళ్ల మహేష్‌కుమార్, గోనూర్ సందీప్‌కుమార్, కేరేళ్లి రాహుల్, ముత్తగి వీరేశం, దోమ సతీష్‌కుమార్, మఠం జగదీశ్వరస్వామి, కోర్వార్ ఓంకార్, సుంకరి సందీప్‌కుమార్, బిర్కడ్ ప్రమోద్, గాండ్ల వినోద్‌కుమార్, గాండ్ల పరమేశ్వర్, బంటారం జగదీశ్వర్, గూళి శైలేష్, కారంజి కార్తీక్, మంచాల నందీశ్వర్ ఎన్నికైనారు. పెద్ద సంఖ్యలో వీరశైవ యువకులు ఎన్నికల్లో పాల్గొన్నారు.

వీరశైవ యువదళ్ నూతన కార్యవర్గం

ప్రస్తుత భద్రేశ్వర జాతర ఉత్సవాలను విజయవంతం చేయడం యువదళ్‌కు ఆనవాయితీగా వస్తోందని వాలి వినోద్ తెలిపారు. ఈసారి కూడా జాతరలో యువదళ్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. తాండూరులో 20 వేల పైచిలుకు ఉన్న వీరశై వులకు అండగా ఉంటామని నూతన కార్యవర్గం వెల్లడించింది.

తమ యువత విద్య, ఉపాధి, సంక్షేమంతో పా టు సామాజిక సేవా కార్యక్ర మాలలో చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. నూతన కార్యవర్గానికి భద్రేశ్వర జాతర కమిటీ చైర్మన్ మేడి మహేష్, వీరశైవ సమాజం అధ్యక్షుడు ఆర్.బస్వరాజ్, వాలి శాంతకుమార్, సాంబూరు సోమశేఖర్, గాజుల శాంతుకుమార్, పటేల్ విజయకుమార్, గాండ్ల సంగమేశ్వర్ తదితరులు అభినందించారు.

మోత్కుపల్లి గ్రామంలో ముస్లీం సోదరులకు రంజాన్ కిట్లు అందజేసిన గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ,

రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

మోత్కుపల్లి గ్రామ సర్పంచు

కోట్‌పల్లి, మార్చి 20, ప్రభాతవార్త; ముస్లీం సోదరులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మోత్కుపల్లి గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ అన్నారు. శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ముస్లీం మహిళలకు రంజాన్ కిట్లును పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైంద న్నారు. పండుగను పేద, ధనికులందరు సంతోషంగా జరుపుకోవాల న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద ముస్లీంలు రంజాన్ పండుగ రోజున కొత్త బట్టలు ధరించి అనందంగా పండుగను జరుపుకోవాలని మంచి ఉద్యేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కిట్లు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ఉప సర్పంచు పి. మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి,కారోబార్ అశోక్, వార్డు సభ్యులు అమీర్ పటేల్, ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హైమాద్, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో త్రాగునీటి సమస్య తీర్చండి

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, మార్చి 20, ప్రభాతవార్త : మేడ్చల్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని లేదంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని మేడ్చల్ బిజెపి నాయకులు అన్నారు.

మేడ్చల్ పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై బిజెపి నాయకులు మున్సిపల్ అధ్యక్షురాలు జె. శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) చంద్రావతికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా శైలజ హరినాథ్‌తో పాటు రాష్ట్ర నాయకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ప్రతిరోజూ మేడ్చల్‌లో పుష్కలంగా వచ్చే నీరు వారానికి ఒకసారి కూడా రాని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోయిందని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మేడ్చల్ సమీపంలోని ఘనపూర్ రిజర్వాయర్ నుండి ఇతర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుండగా మేడ్చల్ పట్టణాన్ని నిర్లక్ష ్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు.

ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించి ప్రతిరోజూ కాని, నియమిత వ్యవధిలో కాని నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా ఏర్పాటు చేయాలని, శాశ్వత పరిష్కారం కోసం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, నాయకులు శ్రీకాంత్ అర్జున్ బాబు, శ్రీనివాస్ గౌడ్, హేమలత, అనిత, బాబు రాజు, నరేందర్, సాయికుమార్, శివకుమార్. పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న గుర్రం కేశవులు

ప్రజా పాలనలో సొంతింటి కల సాకారం

ఆమనగల్లు, మార్చి 20, ప్రభాత వార్త: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని, అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు గుర్రం కేశవులు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందుతుందని ఆయన తెలిపారు. చంద్రాయన్ పల్లి తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం గుర్రం కేశవులు హాజరై ప్రారంభించారు. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సర ఉగాది సందర్భంగా కొత్త ఇంట్లో జీవితన్ని ప్రారంభిస్తున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కేశవులు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. నూతన లబ్ధిదారులు జటావత్ బుజ్జి దంపతులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రాగ్య నాయక్, శ్రీను నాయక్, హర్యానాయక్, గోపాల్, రాజు, తండావాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: చేవెళ్లలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్ర రంజాన్ మాస ప్రత్యేకతల్ని విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. ఆద్యంతం కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు గ్రీటింగ్ కార్డ్స్ ద్వారా తెలియజేశారు. పాఠశాల ఓపెన్ ఆడి టోరియంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో విద్యార్థులు మరియు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి గారు మాట్లాడుతూ ప్రేమ త్యాగం సహనం కి ప్రతీక అయినా ఈ రంజాన్ పండుగ విద్యార్థులలో మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలియజేశారు. ప్రిన్సిపల్ సునీత రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో ముస్తాబయ్యా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

..మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి

..కలెక్టరేట్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త; లింగ నిర్ధారణ పరీక్షలు చేయటం నిషేధం అని, ఉల్లంఘిస్తే చట్ట రీత్య చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో తాజా సంస్థల, పునరుద్దరణల కోసం ధరఖాస్తులను చర్చించి ఆమోధించిందని అన్నారు. గర్బదారణ పూర్వ, గర్భస్త్ర ఫిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేదం చట్టం 1994అండ్ రూల్ 1996యొక్క ఖచ్చితంగా అమలు కోసం కమిటీ సభ్యులు విలువైన సలహాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతూ ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటిలో ఇప్పటి వరకు నమోదు కాని సౌకర్యాలలో లింగ నిర్ధారణ నిర్వహించటం లేదా సహాయం చేయటం చట్టరీత్య నేరమని అన్నారు. అబ్బాయి, అమ్మాయి లింగ ఎంపిక నిషేధించబడినట్లు, చట్ట ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. చట్టంలో పేర్కొన్న వాటి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి,పాల్గొన్న సభ్యుల దృశ్యం

కోసం కాకుండ ఇతర ప్రయోజనాల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు డయాగ్నోస్టిక్ టెక్నిక్‌లు అమలు చేయకూడదని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో సభ్యులు,శిశువైద్యులు డాక్టర్ గురుభార్గవ్, మెంబర్ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత, జన్యు శాస్త్రవేత్త,మెంబర్ డాక్టర్ డి.స్వర్ణలత, ఎన్‌జిఓ మెంబర్ కుమార కృప, డిఎం సభ్యులు, హైమావతి ఎన్జీవో సభ్యురాలు పాల్గొన్నారు.

న్యాయమైన పరిహారం చెల్లించాలి

కలెక్టర్‌ను కలిసిన రైతులు

యాచారం, మార్చి20, ప్రభాతవార్త: యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి న్యాయమైన భూ పరిహారం చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మొండి గౌరెల్లి గ్రామంలో ఎకరాకు కోటి రూపాయలు ఉన్న భూములను 20 ,30 లక్షలకు సేకరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అధికారులు రైతుల తరఫున ఆలోచన చేసి ఎకరాకు 60 నుంచి 70 లక్షల రూపాయలు పరి హారం చెల్లించేందుకు పునరాలోచించాలని కోరారు. భూ సేక రణలో ధరలు పెంచకపోతే ఆందోళన తప్పదని హెచ్చ రించారు. అందుకు కలెక్టర్ స్పందించి మరో మారు కలిసి సుదీర్ఘంగా చర్చించి న్యాయమైన పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొండిగౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి, నాయకులు తాండ్ర రవీందర్, ఎట్టి లక్ష్మయ్య, యాదయ్య, ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాంనాథ్‌గుడుపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభం

మోమిన్‌పేట్, మార్చి 20, ప్రభాతవార్త: గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని రాంనాథ్‌గుడుపల్లి సర్పంచ్ కొత్త బసవేశ్వర్ అన్నారు. శుక్రవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని రాంనాథ్‌గుడుపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని, అందుకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ చొరువతో నేడు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 6 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామానికి అవసరమైన పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తు మారుమూల గ్రామమైన రాంనాథ్‌గుడుపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమేశ్, వార్డు సభ్యులు ఎం. శ్రీనివాస్, యశోద, పి.శంభారెడ్డి, కే.లక్ష్మి,

సిసి రోడ్డు ప్రారంభంలో పాల్గొన్న వార్డు సభ్యులు, గ్రామస్తులు.

ఎం.పద్మారిణి, సి.హెచ్ శ్యామల, సి.హెచ్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు జైపాల్, గ్రామ పెద్దలు, యువకులు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తా

నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవంలో పరిగి ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి

పూడూరు, మార్చి 20, ప్రభాతవార్త : పరిగి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి,పూడూరు దామగుండం రామలింగేశ్వరాలయాలల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆల యాల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతం ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాకంచెర్ల యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం చుట్టూ ఉన్న వివిధ విగ్రహాలకు గుర్తింపు తేచ్చే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు.ఆలయసత్రంముందు రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మిం చాలని సూచించారు.ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిం చేందుకు మంత్రి సురేఖదృష్టికి తీసుకు వెళతానని వివరిం చారు.సిఎం రేవంత్‌రెడ్డి చొరవతో పరిగి ప్రాంతం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మార్చి చివరిలోగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలని సూచించారు.మహిళల సంక్షేమంకోసం పలు పథకాలతోపాటు ప్రతిగ్రామంలో మహిళా సంఘాలకు నూతనంగా భవనాలు నిర్మిస్తున్నామన్నారు. తొలుత రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ పాలకవర్గం చైర్మన్‌గా ఎదిరె

పూడూరు మండలం రాకంచెర్ల యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, తదితరులు

యాదయ్య,సభ్యులుగా,కె పరమేష్,శ్రీనివాస్‌రెడ్డి, రాజమణి ,శ్రీశైలం,దామగుండం రామలింగేశ్వరాలయ పాలకవర్గం చైర్మన్‌గా గొరెంక శ్రీనివాస్,సభ్యులుగా లక్ష్మీ,రఘు,కిష్టయ్య,చందర్‌లను ఈఓ వేరువేరుగా ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా రాకంచెర్ల ఆలయ సత్రంలో వెంకటదాసులవారి సంకీర్తనల ఆలా పన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు కమ్లీబాయి పెంటయ్య, కిజర్‌పాష, ఆత్మాకమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పి రఘునాథ్‌రెడ్డి,కదుమూరు ఆనందం, మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంట య్య,శ్రీనివాస్,నాయకులు శ్యాంసుదర్‌రెడ్డి,అబ్రహం పాల్గొన్నారు.

కొకుంట్లలో మహిళాభవన్ నిర్మాణానికి భూమిపూజ

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: మండల పరిధి కొకుంట్ల గ్రామంలో శుక్రవారం మహిళాభవన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షల వ్యయం తో ఈ భవనం నిర్మించ నున్నారు. సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి దేవేందర్ గౌడ్ భూమి పూజ నిర్వహించారు. మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డయాలసిస్ రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకునే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కొనసాగుతున్న డయాలసిస్ కేంద్రాన్ని పక్కనే ఉన్న పాలియేటివ్ కేంద్రంలోకి మార్చాలని సూచించారు. సమస్యను ఇప్పటికే కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. అధికారుల ఆమోదం వచ్చిన వెంటనే కేంద్రాన్ని పక్క భవనానికి మార్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతవరకు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అనంతరెడ్డి వైద్యులను కోరారు. భాజపా నాయకులు మధుకర్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ, అనిల్, బండారి చందు, పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల మండల పరిధి అల్లవాడ, కౌకుంట్ల గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఆలూర్, పల్లుట్ట పశువైద్యాధికారులు డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒక సారి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.

షాద్ నగర్ బస్ డిపో అధికారికి వినతి పత్రం అందజేస్తున్న కొమరబండ గ్రామస్తులు

కొమరబండ గ్రామానికి అదనంగా బస్సులు వేయాలి

షాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: కొమరబండలో శ్రీ బుగ్గరామేశ్వర స్వామి ఉత్సవాలు జరుగుతున్నందున, గ్రామానికి అదనంగా బస్సులు వేయాలని ఆలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, సర్పంచ్ కుక్కల పద్మమ్మగోపాల్ అన్నారు శుక్రవారం షాద్నగర్ డిపో అధికారికి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామానికి ఉదయం, సాయంత్రం తోపాటు అదనంగా ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు, సాయంత్రం 4గంటలకు అదనంగా బస్సులకు వేయాలన్నారు. జాతర ఉన్నందున భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, ఉపసర్పంచ్ శేఖర్, గ్రామస్తులు నరహరిచారి, ఉమ్మెంతాల రమేష్, గంధం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

సమస్యల పట్ల స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ డిమాండ్

కొందుర్గు, మార్చి 20, ప్రభాతవార్త: గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిట్టెం లక్ష్మీ ్మకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి తహసిల్దార్ ఆజం అలీకి మెమోరాండం సమర్పించారు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి ్మ పథకం, కళ్యాణ లక్ష్మి ్మ పథకం కింద తులం బంగారం ఇలాంటి హామీలన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయని ఆయన ఆరోపించారు. రైతు భరోసా డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వృద్ధులకు ,వితం తువులకు,దివ్యాంగులకు రావాల్సిన కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి ఉపాధి పథకములు కల్పించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో సామాన్య ప్రజలకు విద్యార్థులకు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరుగుతుందని ఆయన ఆరోపించారు. సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, కందూరి మనోహర్ రెడ్డి, బోయ శంకర్, కొమరబండ శ్రీశైలం, గుండేటి శివారెడ్డి, సున్నాల అంజయ్య, కార్తీక్ యాదవ్, రఘునాథ్ రెడ్డి, వడ్ల చంద్రశేఖర్, కాటంరాజు గౌడ్, బోయ వీరయ్య, జి.బి.శేఖర్ తోపాటు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

కేసారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మహమ్మద్ మషియొద్దిన్ నియామకం

మోమిన్‌పేట్, మార్చి 20, ప్రభాతవార్త: మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామ పంచాయతి కార్యదర్శిగా మహమ్మద్ మషియొద్దిన్ నియమితులైనట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా శుక్రవారం ఎంపిడిఓ రాజ మల్లయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు కేసారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రవికుమార్‌ను కోట్‌పల్లి మండల్ బార్వాద్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహమ్మద్ మషియొద్దిన్ ను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడతారని కార్యదర్శి తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం నుండి కేసారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

మహమ్మద్ మషియొద్దిన్.

సీతా రామాంజనేయ స్వామి దేవస్థాన అధ్యక్షులుగా పిల్లి అమరేష్ యాదవ్

కేశంపేట, మార్చి 20, ప్రభాతవార్త: కేశంపేట మండల కేంద్రంలోని శివ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన పిల్లి అమరేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోషా శ్రీశైలం యాదవ్‌ల ఆధ్వ ర్యంలో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పిల్లి అమరేష్ మాట్లాడుతూ నాపై నమ్మ కంతో ఇంత పెద్ద బాధ్య తలను నాకు అప్పగించి నందుకు శక్తి వంచన లేకుం డా ఆలయ అభివృద్ధికి కృషి

చేస్తానని, నాకు ఈ అవకాశాన్ని కల్పించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా బొజ్జం శ్రీశైలం యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కడియాల శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, గంజాయి దశరథం ,తలసాని రమణారెడ్డి కార్యదర్శులుగా గుంటి కుమార్, ఢిల్లీ బాలు, మంగలి మహేష్, తిరుమని రాజేందర్ గౌడ్‌కోశాధికారి కుమ్మరి రాములు సభ్యులుగా తలసాని భూపాల్ రెడ్డి ,చాకలి రాములు, పిట్టల అంజయ్య, తలసాని ప్రవీణ్ రెడ్డి పులిమామిడి నగేష్, కడియాల యాదయ్య, గంజాయి రామచంద్రి, తిమ్మగల అంజయ్య, కార్యక్రమంలో తలసాని పవన్ కుమార్ రెడ్డి పోలేముని సతీష్, పిట్టల బాలరాజ్, భోగం మల్లేష్ దొబ్బల కృష్ణయ్య , మంచే కృష్ణయ్య, కడియాల అంజయ్య తిమ్మగల రామచంద్రి ,పిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

అంకెల గారడీగా బడ్జెట్

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ

కేశంపేట, మార్చి 20, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోపుకి అంకెల గారడీగా బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ అన్నారు. అంకెల్లో పెద్ద సంఖ్యలో కేటాయింపులు చూపిన అవి నిజంగా ప్రజల జీవితంలో మార్పులు తెస్తాయని సందేహంగా ఉందన్నారు. గతంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని గత సంవత్సరం ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఐదు లక్షల మంది యువకులకు ఎంపిక జరిగినప్పటికీ ఒక్కరికి కూడా ఈ పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వ నిధులు ఉన్నప్పటికీ అవి అమలులోకి రావట్లేదని అన్నారు. ఈ బడ్జెట్ లో ప్రకటించిన అంకెలు పెద్దగా ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో ప్రజలకు ప్రయోజనం కలిగించేలా చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.



రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ దోహదం

కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

కేశంపేట, మార్చి 20, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపే లక్ష ్యంతో, రికార్డు స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు సాగుతూ ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాదారులుగా ఉంటూ, వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్‌ను అత్యంత చిత్తశుద్ధితో రూపొందించి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన ప్రగతిని సాధించింది.దేశ జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గి మందగమనంలో ఉన్న ప్పటికీ తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి 10.7 శాతానికి మెరుగుపడటం విశేషం.ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ 17,82,198 కోట్ల రూపాయలకు చేరింది.దేశ సగటు వృద్ధి రేటు కంటే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేసింది.దేశ జీడీపీలో మన రాష్ట్రం 5 శాతం వాటాతో బలమైన గ్రోత్ ఇంజి న్‌గా నిలుస్తోంది. మన ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి ఈ గణాంకాలే నిదర్శనం ఆమె అన్నారు.



సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా

గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తా...

కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్

మొయినాబాద్, మార్చి 20, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికల తర్వాత నూతనంగా ఎన్నికైన 14వ వార్డు వార్డు సభ్యుడు గ్రామ అభివృద్ధి విషయంలో ఎన్నికైన నాటినుండి అహర్నిశలు శ్రమిస్తున్నారు. కరోనా కంటే ముందు గ్రామానికి ఆర్టీసీ బస్సులు వచ్చి వెళ్లే సమయ వేళలు పునరుద్ధరించాలని కృషి చేశారు. గ్రామంలో ప్రజలకు విద్యుత్ సమస్య ఉండడంతో విద్యుత్ అధికారులను కలిసి సమస్య తీర్చేందుకు కృషి చేశారు .ఇలా ప్రతిరోజు ఏదో ఒక సమస్య గ్రామంలో తీర్చేందుకు కృషి చేస్తున్న కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ శుక్రవారం మొయినాబాద్ మండల తాసిల్దార్ గౌతం కుమార్ ను కలిసి గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు తీర్చాలంటే స్థానికంగా రెవెన్యూ అధికారులు వారానికి మూడు రోజులు ఉండాలని తాసిల్దారులకు విన్నవిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో అనేక రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని తీర్చాలంటే ముఖ్యంగా రెవెన్యూ అధికారులు ఎవరో ఒకరు వారానికి మూడు రోజులు గ్రామంలో ఉంటే రెవెన్యూ కార్యాలయానికి ప్రజలు రావాల్సిన అవసరం ఉండదు అన్నారు.వారానికి మూడు రోజులు రెవెన్యూ సిబ్బంది ఉంటే గ్రామంలోని ప్రజలందరూ అక్కడే వచ్చి వారి సమస్యలు చెప్పుకొని సమస్యలు తీర్చుకునే వీలు ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

తాసిల్దార్ గౌతం కుమార్...

సురంగల్ 14వ వార్డు కౌన్సిలర్ ఇచ్చిన ఫిర్యాదుకు ఆయన స్పందిస్తూ ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద డ్యూటీలో చేస్తున్నారు .పదవ తరగతి పరీక్షల అనంతరం మీరు కోరినట్టే ప్రతి గ్రామంలో జిపిఓ లను పంపించి వీలైతే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు అక్కడే పరిష్కరించేలా చూస్తాం .లేదంటే తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కారమయ్యే సమస్యలు ఉన్న త్వరితగతిన పూర్తి చేసేందుకు తప్పకుండా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మగాళ్ల చంద్రశేఖర్ కర్రోళ్ల రామచందర్ వెళ్ళగానే లోకేష్ గౌడ్ వార్డు సభ్యులు ఉన్నారు.

షాబాద్ లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి

ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలి

షాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం షాబాద్ లో తహసీల్దార్ అన్వర్ కు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువ వికాసం, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ బృతి, మహాలక్ష్మీ ్మ పథకం, కళ్యాణలక్ష్మీ ్మ కింద తులం బంగారం వంటి కీలకమైన హామీలు ఇప్పటికి కాగితాలకే పరిమితమైయ్యాయని విమర్శించారు. రైతులకు రైతు బరోసా అందక, రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెట్టుబడి కోసం మళ్లీ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రావల్సిన కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. విద్యార్థులకు, సామాన్యులకు అవసరమైన ఆదాయ, కుల దృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్ష ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు అనంతం, సురేష్ గౌడ్, విజయ్, రాజు, మల్లిఖార్జున్, శ్రీహరి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయానికి భూమి విరాళం

దాతలకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

చేవెళ్ల, మార్చి 20, ప్రభాతవార్త: చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న స్థలాన్ని భక్తి భావంతో కొంతమంది దాతలు దేవాలయానికి విరాళంగా అందజేశారు. బక్కారెడ్డి మాణిక్య రెడ్డి 100 గజాలు, శేరిపాల నర్సింహారెడ్డి 30 గజాలు, శేరి అడవి రెడ్డి నరసింహారెడ్డి 30 గజాలు, శేరి ఎడ్డి సత్తి రెడ్డి 30 గజాలు చొప్పున మొత్తం 190 గజాల భూమిని సమర్పించారు. ఈ ఉదార చర్యతో దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామ ప్రజల తరఫున హనుమాన్ దేవాలయ కమిటి సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చెరువులో పడి విద్యార్థి మృతి

జవహర్ నగర్, మార్చి 20. ప్రభాతవార్త:

జవహర్ నగర్ పరిధిలోని ఎదుల చెరువులో పడి 17 ఏళ్ల ఇంటర్ విద్యార్థి నిఖిల్ మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు, డిఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి

పోస్టుమార్టం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సీఐ సైదులు మాట్లాడుతూ, ఈత రాకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్త వహించాలని సూచించారు.

ఓటర్ల జాబితా సవరణలపై రాజకీయ పార్టీలతో ఆర్డిఓ సమావేశం

కందుకూరు ,మార్చి 20, ప్రభాతవార్త: ఓటర్ల జాబితా సవరణ నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితా లో చేర్పులు మార్పులు అనే అంశం ప్రకారం కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటర్ల జాబితాలో చేర్చుకోవడం జరుగుతుందని సూచించారు అదేవిధంగా కోటర్ గా గుర్తింపు పొందిన వారు తమ పేర్లలో తప్పులు జరిగిన ఇంటి అడ్రస్ లు తప్పులు ఉన్న ఇంటి అడ్రస్ మారినా అదేవిధంగా చనిపోయిన వారి పేర్లు, అదనపు పర్యాయాలు నమోదైన వారి పేర్లు ఏదో ఒక స్థానంలో ఉంచి మిగతా స్థానాలలో తొలగింపు కార్యక్రమం బిఎల్ఓ లు నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందులో ముఖ్యంగా సర్ నిబంధనల ప్రకారం ఇతర దేశస్తులు గుర్తింపు పొందని వారు ఓటర్ల జాబితాలో నమోదైనట్లయితే వారిని ప్రత్యేకంగా గుర్తించి నిబంధనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు వారి విషయంలో రాజకీయ పార్టీలు సహకరించి ఇతర దేశస్థుల వివరాలు అందజేయాలని సూచించారు.

ఓటర్ల జాబితా లో జరుగుతున్న ఈ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు అధికార యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహాయ శాఖ సహకారాలు అందించి ఓటర్ల జాబితా సక్రమంగాను ఉండేలా చొరవ చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి ధర్మ సమాజ్ పార్టీ ల నాయకులు అధికారులు పాల్గొన్నారు .

పోతాయిపల్లిలోని సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు పూర్తి

..ప్రారంభించిన ఎంఇఓ కమలాకర్, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, సంస్థల ప్రతినిధులు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: పోతాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు పూర్తి కావటంతో వాటిని శామీర్‌పేట ఎంఇఓ కమలాకర్, మేడ్చల్ జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,సంస్థల ప్రతినిధులు శ్రీధర్, విశ్వనాథ్‌లు పాల్గొని ప్రారంభించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని పోతాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎన్సీఆర్ వోయిక్స్ హైదరాబాద్, హావిన్ హోల్ బెంగుళూరు సంస్థల వారు సిఎస్ఆర్ నిధులు సుమారు 10లక్షల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు, మరమ్మతు పనులు, విద్యార్థులకు పలు సౌకర్యాలను కల్పించటంతో వాటిని వారు పాల్గొని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆయా సంస్థల వారి సహకారంతో పాఠశాలలో తరగతి గదుల పునరుద్దరణ,మరమ్మతు పనులు, శుద్ధి చేసిన త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్, కంప్యూటర్, ప్రింటర్, మైకెసెట్, కొత్త పర్నిచర్, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు, కాంపౌండ్ వాల్ నిర్మాణ వంటి పనులు చేపట్టటం జరిగిందన్నారు. దాతలు సంస్థల ప్రతినిధులు శ్రీధర్, విశ్వనాథ్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు, మంచి వాతావరణం ఉండేలా చూడటం తమ లక్ష్యంగా పెట్టుకుని వాటిని పూర్తి చేశామన్నారు. స్థానిక నాయకులు, గ్రామస్థులు విద్యార్థుల హాజరు పెరగటానికి కృషి చేయాలని వారు సూచించారు. ఈ పనులను కేవలం 45రోజుల్లో పూర్తి చేసిన ఎన్సీఆర్ వోయిక్స్, హావిన్ హోల్ సంస్థల ప్రతినిధులు శ్రీధర్, విశ్వనాథ్‌లను శాలువాతో వారిని ఎంఇఓ కమలాకర్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డిలు సత్కరించి అభినందనలు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆర్.లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గూడురు మోహన్‌రెడ్డి, తిగుళ్ల దర్శన్‌గౌడ్, తిగుళ్ల మురళీగౌడ్, చింతల బల్వంతరెడ్డి, మాజీ కౌన్సిలర్ తిగుళ్ల హరిబాబుగౌడ్, స్థానికులు కృష్ణ, టి.ప్రవీణ్‌గౌడ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణు, కళ్యాణి, వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, మనోహర్, సత్తిరెడ్డి,పలువురు గ్రామస్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

పోతాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్తి జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించిన శామీర్‌పేట ఎంఇఓ కమలాకర్,మేడ్చల్ జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,సంస్థల ప్రతినిధుల దృశ్యం

యూత్ ఫర్ సేవా, టీవీవీ ఆధ్వర్యంలో సైకిల్‌ల పంపిణీ

విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్న అధికారులు

దుద్యాల్, మార్చి 20, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో శంకర్ విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు.వివిధ గ్రామాల నుండి వచ్చే 10 మంది పేద విద్యార్థినులకు యూత్ ఫర్ సేవా, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సైకిల్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దాతల చేయూత, సహకారం మరువలేనివి అన్నారు.

సైకిళ్ల పంపిణీ ద్వారా విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకోవచ్చని, సమయం ఆదా అవు తుందని విద్యార్థినిలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షి ంచారు. గతంలోనూ విద్యార్థినీలకు 30 సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన పది మందికి ఈరోజు పంపిణీ చేశామన్నారు. యూత్ ఫర్ సేవా సభ్యుడు మణికాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లప్ప, ఉపసర్పంచ్ సంజీవ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, ఖాజ, బసిరెడ్డి, సత్యం ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, శ్రీనివాస్, రమేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ మున్సిపల్ తొలి సమావేశంలో నిర్వహించి మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్ల దృశ్యం

పార్టీలకు అతీతంగా మున్సిపల్ అభివృద్ధికి కృషి

..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి

..జరిగిన తొలి మున్సిపల్ సమావేశంలో 20వార్డులో కోటి రూపాయలతో అభివృద్ధి పనుల కోసం తీర్మాణం

..మున్సిపల్ అభివృద్ధికి కౌన్సిలర్లు సహకరించాలి

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: రాజకీయ పార్టీలకు అతీతంగా మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు, కౌన్సిలర్లు అందరు సహకరించాలని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్ తొలి సాదారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మున్సిపల్ సమావేశంలో పలు అంశాలపై, ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20వార్డులలో ప్రతి వార్డుకు 5లక్షల రూపాయల చొప్పున కోటి రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టటానికి తీర్మాణం చేయటం జరిగిందన్నారు. మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో (వార్డుల్లో) సమస్యలను పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా సంబంధిత అధికారులు 100శాతం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసన్లు ఫీజులు వసూల్ చేసి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కృషి చేయాలని చైర్‌పర్సన్ శిరీషకృష్ణారెడ్డి సూచించారు. పలు వార్డుల్లో ఉన్న సమస్యలను పలువురు కౌన్సిలర్లు ప్రస్థావించగా వాటిని పరిష్కరించటానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, పలువురు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీబుగ్గరామస్వామి బ్రహ్మోత్సవాలు

షాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శ్రీబుగ్గరామేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి పల్లకి సేవా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీబుగ్గరామేశ్వర స్వామి పల్లకి గ్రామంలో శోభయాత్రగా నిర్వహించారు. గ్రామస్తులు పాటలు పాడుకుంటూ ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో ఆలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, సర్పంచ్ కుక్కల పద్మమ్మగోపాల్, మాజీ సర్పంచులు ఆవాంచ దేవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, గ్రామస్థులతో పాటు మండల ప్రజలు తరలివచ్చారు.

కొమరబండలో పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

ఉద్యోగులకు డ్రగ్స్, సైబర్, మహిళల భద్రతపై అవగాహన

..జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్య

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న బ్లింకిట్ కంపెనీ ఉద్యోగులకు డ్రగ్స్,సైబర్, ట్రాఫిక్, మహిళల భద్రత పలు అంశాలపై జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్య అవగాహన కల్పించారు. శుక్రవారం తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ ఏరియాలో ఉన్న బ్లింకిట్ కంపెనీలో సుమారు 200మంది ఉద్యోగులకు వాటిపై అవగాహన కల్పించారు. సైబరాబాద్ సిపి రమేశ్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ డిసిపి కోటిరెడ్డిల ఆదేశాల మేరకు వారికి పలు అంశాలపై సిఐ గురువయ్య అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై, ట్రాఫిక్ రూల్స్‌పై, సైబర్ మోసాలపై, మహిళల భద్రతల విషయంపై ఆయా అంశాల వారీగ ఉద్యోగులకు (యువతకు) ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా వారికి సిఐ గురువయ్య అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడితే ఆరోగ్యం పట్ల ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే విషయంపై డ్రగ్స్ బారిన పడకుండ ఉండటానికి వివరించారు. ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాల గురించి వీడియోల రూపంలో అవగాహన కల్పించటం జరిగిందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

లాల్‌గడిమలక్‌పేట్ పరిధిలోని బ్లింకిట్ కంపెనీ ఉద్యోగులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన ..జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్య,పాల్గొన్న తదితరుల దృశ్యం

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన నాటి లక్ష్మాపూర్ గ్రామ జెఏసి చైర్మన్ సింగం భాగయ్య మృతి

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: మలి విడత తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన లక్ష్మాపూర్ గ్రామ జెఏసి చైర్మన్ సింగం భాగయ్య అనారోగ్యంతో ఉండి మృతిచెందారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన జెఏసి చైర్మన్ సింగం భాగయ్య కొన్నాళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందినట్లు, సాయంత్రం గ్రామంలో అంత్యక్రియలు జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం స్థానికులు ఈ విషయాన్ని తెలియజేశారు. ఉగాది పండుగ రోజున ఆయన మృతిచెందటం పట్ల పలువురు వివిధ పార్టీల నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుడుగా ఉద్యమ సమయంలో తెలంగాణ సాదన పోరాటంలో క్రియాశీలక పాత్రను చేపట్టారు. మేడ్చల్ జిల్లాలోనే లక్ష్మాపూర్ జెఏసి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, ఉద్యమాలలో ముందు స్థానంలో నిలిచి అందరిలోనూ సింగం భాగయ్య గుర్తింపును సాధించారు. తెలంగాణ సాధన కోసం లక్ష్మాపూర్ గ్రామంలో ఏడాదికి (385రోజులకు) పైగానే జెఏసి కమిటీ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించి ధూంధాం కార్యక్రమాలు, నిరసనలు, ఉద్యమాలకు ఊపిరిపోసిన నాయకునిగా గుర్తింపు పొంది మేడ్చల్ జిల్లాలోనే లక్ష్మాపూర్ గ్రామానికి ప్రత్యేక స్థానంలో నాటి ఉద్యమంలో నిలిపిన నాయకులు సింగం భాగయ్య అని పలువురు స్మరించారు. ఆయన మృతిపట్ల అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపి స్మరించారు.

శివలింగంకు వెండి తొడుగు బహూకరణ

షాద్ నగర్ టౌన్, మార్చి 20, ప్రభాతవార్త: షాద్ నగర్ పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో గల శివాలయం లోని శివలింగంకు వాసవి క్లబ్ 2023 కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గార్లపాటి నవీన్ కుమార్ శివలింగానికి వెండి తొడుగును ఆర్యవైశ్య సంఘం షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు మల్లిపెద్ది శ్రీనివాసులు గుప్తాకు అందించారు. శ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ 2026 అధ్యక్షుడు గుంత సత్యనారాయణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శివలింగానికి వెండి తొడుగు బహుకరిస్తున్న దృశ్యం

22న శామీర్‌పేటలో మీ సమస్యా-మా పరిష్కారం

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: ఈ నెల 22వ తేదీన ఆదివారం ఉదయం శామీర్‌పేటలోని పూర్వ గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మీ సమస్యా- మా పరిష్కారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట గ్రామ ప్రజలు పాల్గొనాలని మహిళా శక్తి మై వాయిస్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.హైమావతి కోరారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ సమస్యా-మాపరిష్కారం కార్యక్రమంలో ప్రజల సమస్యలను వినతుల రూపంలో తీసుకోవటం జరుగుతుందని, వాటి పరిష్కారంకు మహిళా శక్తి మై వాయిస్ సంఘం ద్వారా కృషి చేయటం జరుగుతుందని ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. అదే విధంగా సురక్ష భీమా యోజన పథకం గురించి ప్రజలకు వివరించటం వారిని ఆదుకునే విధంగా కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుతుందని అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి తెలిపారు.గ్రామ ప్రజలు, మహిళలు అందరు పాల్గొనాలని ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి 11గంటలకు వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందరు పాల్గొనాలని ఆమె కోరారు.

సిసి రోడ్లు పనులను ప్రారంభించిన సర్పంచ్

ధారూర్, మార్చి 20,ప్రభాత వార్త: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ పనుల కోసం రూ. 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఎస్సి స్మశాన వాటిక అలాగే వీధుల్లో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు గ్రామ సర్పంచ్ నిరటి లక్షీ ్మ శ్రీనివాస్ అధికారికంగా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ సీసీ రోడ్లను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిధుల మంజూరుకు సహకరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు వీరేందర్ రెడ్డి,జైదుపల్లి కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ఎనుగుల కృష్ణయ్య, బోడ వీరన్న, కళ్ళు మల్లేష్ గౌడ్,బస్సుపల్లి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, కరోబర్ ఆనంద్,గోపాల్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్మశాన వాటిక వద్ద సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్

నవోదయ సీటు సాధించిన తిర్మలాపూర్ విద్యార్థి

కుల్కచర్ల,మార్చి 20, ప్రభాతవార్త: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కర్రె కృష్ణయ్య (టిచర్) కుమారడు విష్ణువర్ధన్ అనే విద్యార్థి నోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు తెలిపారు.నోదయ విద్యాలయానికి వేల మంది పోటిపడే పరిక్షలో తమ కుమారుడు విజయం సాధించడం ఆనందంగా ఉందని కర్రె కృష్ణయ్య (టిచర్) సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. నవోదయ సిటు సాధించిన విష్ణువర్ధన్‌ను తిర్మలాపూర్ గ్రామప్రజలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు శుభాకంక్షాలు తెలిపి అభినందించారు.

విద్యార్థి విష్ణువర్ధన్

శ్రీరామ శోభాయాత్రకి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆహ్వానం అందజేసిన హిందూ వాహిని సభ్యులు

షాద్‌నగర్, మార్చి 20, ప్రభాతవార్త: షాద్ నగర్ లో ఈనెల 27వ తారీఖున షాద్ నగర్ పట్టణం లో హిందువాహిని ఆధ్వర్యం లో నిర్వహించే శ్రీరామ శోభాయాత్ర కార్యక్రమానికి విచ్చేయాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు గారినీ కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, రాయల శంకర్, ఈగ వెంకట్రామిరెడ్డి, నరసింహ చారి, కానుగు భూపాల్, పద్మ కృష్ణయ్య, క్యామ మహేష్, గుండు అశోక్, సళ్ళ మహేష్, చింతకుంట రాఘ వేందర్, గంద్రాతీ శివశంకర్, మంగా విజయ్, పసులోటి శ్రావణ్, గుడాల రమేష్, అల్లాడి శ్రీను, మ్యాడమోని మధు, రామకృష్ణ, దేవేందర్, అశోక్, తరుణ్, శ్రీకాంత్, మరియు హిందు వాహినీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

శ్రీరాముడి శోభాయాత్ర గోడపత్రికను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు